www.manaveluguepaper.in

# మన వెలుగు

తెలుగు దినపత్రిక ప్రతి అక్షరం జనం కోసం

www.manaveluguepaper.in

సంపుటి:1 సంచిక:225 | శుక్రవారం 17-4-2026 | పేజీలు:4 | వేల:3

## ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరు బాధ్యత





3లో..

## సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్రం

## మహిళాబిల్లు, డీలిమిటేషన్ వైపుగా

# కేంద్రం అడుగులు





### తెలంగాణలో ఎంపీ సీట్లు 17 నుంచి 26కు..

- పునర్విభజనతో రాష్ట్రంలో పెరగనున్న లోక్‌సభ స్థానాలు
- ఏపీలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ

2లో..

### చారిత్రక ఘట్టానికి శ్రీకారం

**డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకారం**

**సభ ఆమోదంతో బిల్లులను ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్**

**న్యూఢిల్లీ** :దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు నేడు పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా

మిగతా 2లో..



### డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

2లో..

- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం
- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- పార్లమెంటులో ప్రధాని మోడీ

## మోదీ కుటిలనీతి ముందు చాణక్య నీతి కూడా

# పనికిరాదు

### మహిళ బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లు :ప్రియాంక

- ప్రజాస్వామ్యంపై కేంద్రం దాడి
- పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు
- లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి
- మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదన్న మల్లికార్జున ఖర్గే
- 2024లోనే ఎందుకు అమలు చేయలేదు?
- కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం
- కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకు: అఖిలేశ్




**న్యూఢిల్లీ** : కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోడీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ

మిగతా 2లో..

### ఇదో 'బ్లాక్ బిల్'

**డీలిమిటేషన్ బిల్లు కాపీని తగలబెట్టిన స్టాలిన్**



2లో..



### మరోసారి బయటపడ్డ బీజేపీ తెలంగాణ వ్యతిరేకత

- ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు:కేటీఆర్
- తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే: హరీశ్

**హైదరాబాద్** :పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ –పాకిస్థాన్

మిగతా 2లో..

# ఇదేం అహంకారం!

**తెలంగాణ ఏర్పాటును భారత్ - పాకిస్తాన్ విభజనతో పోల్చిన భాజపా ఎంపీ తేజస్వీ సూర్య..**



**న్యూఢిల్లీ** : లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇలాంటి విధా

**రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం**

నాలతో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి హైబ్రీడ్ మోడల్ అంటూ చేస్తున్న వాదనలను తిప్పికొట్టారు. జిఎస్‌డిపి బాగా ఉన్నప్పుడు సీట్లు పెంచితే...తగ్గితే సీట్లు తగ్గించాలా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విధానాలే ఇలా ఉంటాయని అన్నారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని

మిగతా 2లో..



### రాష్ట్ర ఏర్పాటును అవమానపరిచారు

- తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం
- రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.?
- ఆయన ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం

**హైదరాబాద్** :పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్

మిగతా 2లో..

# మీ నౌకలను ముంచేస్తాం




- మా తొలి క్షిపణికే అవన్నీ దెబ్బతింటాయి
- ఇకనైనా హర్మూజ్ దిగ్బంధనాన్ని ఆపండి
- అమెరికాకు ఇరాన్ వార్నింగ్

**టెహ్రాన్** :చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి విషయంలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ సైనిక సలహాదారుడు మొహ్‌సేన్ రెజాయి అమెరికాకు గట్టి హెచ్చరికలు చేశారు. హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తే.. తమ తొలి క్షిపణి దాడికే అమెరికా నౌకలు మునిగిపోతాయని హెచ్చరించారు.'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్మూజ్‌కు రక్షకభటుడిగా మారాలనుకుంటున్నారు. హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం చూపాలని చూస్తే.. మా తొలి క్షిపణి దాడికే.. మీ నౌకలు మునిగిపోతాయి. మా క్షిపణుల దాడితో అవి ధ్వంసమవుతాయి' అని రెజాయి హెచ్చరించారు. తమ దాడుల్లో జలసంధి ప్రాంతంలో ఉన్న అమెరికా బలగాల ప్రాణాలు కూడా పోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ఇక, ఇరాన్‌పై భూతల దాడులకు అమెరికా సిద్ధమైందంటూ ఇటీవల పెద్దఎత్తున వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిగురించి కూడా ఆయన మాట్లాడారు. భూతల దాడులకు వచ్చిన యూఎస్ సైనికులను బందీలుగా చేసుకుంటామని హెచ్చరించారు. వారిని విడిపించుకోవాలంటే.. ఒక్కో బందీకి ఒక బిలియన్ డాలర్ ఇవ్వాల్సి వస్తుందన్నారు. అమెరికా– ఇరాన్ మధ్య ప్రస్తుతం అమల్లో ఉన్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని తాను వ్యక్తిగతంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

### ఇజ్రాయెల్- లెబనాన్ మధ్య కాల్పుల విరమణ

**నేటి నుంచి ఒప్పందం అమల్లోకి : ట్రంప్**



2లో..

# పెట్టుబడులతో రండి

- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 'మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్** : తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుం టున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది.



రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందు కోవడం తెలంగాణ సాధించిన మరో విజ యం.ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ

మిగతా 9లో..

### సురక్షిత ప్రయాణంతో ప్రమాదాలను అరికట్టాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజా పాలన**

**ప్రగతి ప్రణాళికలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు: డీజీపీ శివధర్ రెడ్డి**



**హైదరాబాద్** : క్షణం పాటు చేసే నిర్లక్ష్యం.. ఒక నిండు ప్రాణాన్ని బలిగొనడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడే స్తుంది. ఇలాంటి విషాదాలకు అడ్డుకట్ట వేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతోనే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి అన్నారు రోడ్డు భద్రతా కార్యక్రమం అరైవ్ అలైవ్ లో భాగంగా గురువారం నాడు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో జరిగిన భారీ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమానికి డిజిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం బాలానగర్ మండలం పెద్దాయపల్లి సమీపంలోని 44వ జాతీయ రహదారిపై 'బ్లాక్ స్పాట్'గా గుర్తించిన కూడలి వద్దకు చేరు కున్న డిజిపి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన దారులకు హెల్మెట్లు

మిగతా 2లో..

### నిప్పుల కొలిమిలా తెలంగాణ

- ఆదిలాబాద్‌లో అత్యధికంగా 43.8 డిగ్రీల నమోదు
- రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత
- భానుడి భగభగలతోఇంటికే పరిమితమైన జనం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



**హైదరాబాద్** :తెలంగాణ వ్యాప్తంగా ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 43.8 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లాలో 42.7, మహబూబ్‌నగర్‌లో 42, రామగుండంలో 42 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్ర, శనివారాల్లోనూ ఉత్తర, దక్షిణ తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపీ 1 నుంచి 2 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపింది.మరోవైపు 19 నుంచి 23 వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. దిగువస్థాయి గాలుల్లో మార్పు, క్యుములోనింబస్ మేఘాలు, ద్రోణి ప్రభావాలతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

**ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్..**

### వివరణ ఇవ్వండి

**స్పీకర్ సహా 9 మంది ఎమ్మెల్యేలను ఆదేశించిన హైకోర్టు**

**విచారణ మే 6కు వాయిదా**

**హైదరాబాద్** :తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటిం చిన 9 మంది ఎమ్మెల్యేల తో పాటు, స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరంతా

మిగతా 9లో..

GSTIN: 36AZCPN8662J2ZU
మన వెలుగు
తెలుగు దినపత్రిక ప్రతి అక్షరం జనం కోసం
www.manaveluguepaper.in YouTube



## తెలంగాణలో ఎంపీ సీట్లు17 నుంచి 26కు

న్యూఢిల్లీ :డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

## ఇజ్రాయెల్- లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల మధ్య కీలక పరిణామం జరిగింది. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణకు అంగీకారం కుదిరిందనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. లెబనాన్ అధ్యక్షుడు జోసే?ఫ్?, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సంభాషించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్చల అనంతరం శాంతి సాధన దిశగా ముందడుగు వేస్తూ, 10 రోజుల సీజ్‌ఫైర్‌ను అమలు చేయాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వాషింగ్టన్‌లో మార్కో రూబియో సమక్షంలో ఇరుదేశాల నేతలు సమావేశమైనట్లు పేర్కొన్నారు. అయితే, ప్రపంచవ్యాప్తంగా తాను 9 యుద్ధాలను పరిష్కరించానని, ఇది తాను పరిష్కరించబోయే పదో యుద్ధం కానుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.పశ్చిమాసియా భద్రత గురించి అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఏమాత్రం పట్టింపు లేదని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ విమర్శించారు. ఆ రెండు దేశాల వల్లే పశ్చిమాసియాలో అనిశ్చితి, అస్థిరత ఏర్పడుతున్నాయని ఆయన తెలిపారు. అమెరికా, ఇజ్రాయెల్ వల్లే పశ్చిమాసియా దేశాల మధ్య అసమ్మతి, విభజన జరుగుతోందన్నారు.



# సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్రం

అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు సభాపతి తెలిపారు.ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతోపాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు.ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

## డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

న్యూఢిల్లీ :మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూ రితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నా రు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

## మోదీ కుటిల నీతి ముందు చాణక్య నీతి కూడా పనికిరాదు

ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి. కులగణనకు మోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

## ఇదో 'బ్లాక్ బిల్'

చెన్నై :: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుపై ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. నేడు లోక్‌సభలో దీన్ని ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బిల్లు కాపీని తగలబెట్టారు. ఈ క్రమంలో దీన్ని 'బ్లాక్ బిల్'గా అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టాలిన్ గురువారం నామక్కల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా నల్ల దుస్తులు ధరించి తన నిరసనను తెలిపారు. నల్ల జెండాను ఎగరవేసి.. బిల్లు కాపీని తగలబెట్టారు. అనంతరం 'కలిసి పోరాడదాం.. గెలుద్దాం' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను స్టాలిన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రతిఘటన జ్వాలలు తమిళనాడు అంతా వ్యాపించాలని, ఇవి భాజపా అహంకారాన్ని అణచివేయాలంటూ ఆయన పోస్టులో రాసుకొచ్చారు. 1960లో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం గురించి ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'గతంలో తమిళనాడులో హిందీకి వ్యతిరేకంగా చేపట్టిన ప్రతిఘటన జ్వాల దిల్లీని దహించివేసింది. దిల్లీ దిగొచ్చిన తర్వాతే పరిస్థితి శాంతించింది. ఈ బ్లాక్ బిల్లు (డీలిమిటేషన్‌ను ఉద్దేశిస్తూ) సొంతగడ్డ పైనే తమిళులను శరణార్థులుగా మార్చాలని చూస్తుంది. నేడు ఈ బిల్లు కాపీని తగలబెట్టి, నల్లజెండా ఎగరవేసి మరో జ్వాలను రగిలించాను. ఈ మంటలు భాజపా అహంకారాన్ని అణచివేస్తాయి' అని స్టాలిన్ అన్నారు.

# 40 శాతం పేదలు 4 కులాల్లోనే..

- మాదిగ, లంబాడా, ముదిరాజ్, యాదవుల్లో ఎక్కువ పేదరికం
- రాష్ట్రంలో లక్షలోపు వార్షికాదాయం ఉన్న జనాభా 1.1 కోట్లు
- వీరిలో 31 శాతం ఆ నాలుగు కులాల్లోనే..
- కులాల మధ్య అవకాశాలు, ఆదాయం, విద్య, ఉద్యోగాల్లో భారీ వ్యత్యాసం
- సీపెక్ సర్వేలో వెలుగులోకి..



**హైదరాబాద్, ఏప్రిల్ 16:** తెలంగాణలో కులాల మధ్య అసమానతల తీవ్రతను సీపెక్ నివేదిక బహిర్గతం చేసింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ పరంగా వివిధ సామాజికవర్గాల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్లు తేలింది. ముఖ్యంగా రాష్ట్రంలోని నిరుపేదల్లో దాదాపు 40 శాతం నాలుగు కులాల్లోనే ఉండటం గమనార్హం. ఈ సర్వే ప్రకారం రూ.లక్ష లోపు వార్షిక ఆదాయం ఉన్న జనాభా రాష్ట్రంలో కోటీ 10 లక్షలు ఉంది. రాష్ట్ర మొత్తం జనాభాలో వీరు 31 శాతం. వీరిని నిరుపేదలుగా గుర్తించారు. ఈ మొత్తం నిరుపేదల్లో 40 శాతం మంది మాదిగ, లంబాడా, ముదిరాజ్, యాదవ కులాల్లోనే ఉన్నట్లు తేలింది. ఈ నాలుగు కులాల జనాభా రాష్ట్రం మొత్తం జనాభాలో 33 శాతం. రాష్ట్రంలో మొత్తం 242 కులాలు ఉండగా, సగటు పేదరిక స్థాయి కంటే ఎక్కువ మంది నిరుపేదలు ఉన్న కులాలు 135 ఉన్నాయి. రాష్ట్ర జనాభాలో 67 శాతం ఈ కులాల్లోనే ఉంది. నిరుపేదలు బీసీల్లో 63.4 లక్షలు, ఎస్సీల్లో 21.5 లక్షలు, ఎస్టీల్లో 14.3 లక్ష ల మంది ఉన్నారు. దాదాపు అన్ని కులాల్లోనూ పేదలు ఉన్నప్పటికీ.. పేదరిక తీవ్రత స్థాయిలో కులాల మధ్య భారీ అంతరం ఉందని కాంపోజిట్ బ్యాక్‌వార్డ్‌నెస్ ఇండెక్స్ (సీబీఐ) స్కోరు స్పష్టం చేస్తోంది.

**విద్యలో కులాల మధ్య భారీ అంతరం**

విద్యా పరంగా కూడా కులాల మధ్య అసమానతలు తీవ్రంగా ఉన్నాయి. కొన్ని కులాల్లో ఉన్నత విద్యావంతులు 35.37 శాతం ఉండగా.. మరికొన్ని కులాల్లో 5 శాతంలోపే ఉన్నారు. ఎస్టీ కొలాముల్లో 4.4 శాతం మాత్రమే ఉన్నత విద్యా వంతులు ఉన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలు కొన్ని కులాల్లో 38 శాతం వరకు ఉండగా.. మరికొన్ని కులాల్లో 1 శాతమే ఉన్నారు. ఉద్యోగాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో జనరల్ కులాల ప్రాతినిధ్యం 17 శాతం ఉంటే.. కొన్ని కులాల్లో 1 శాతం కంటే తక్కువ ఉంది.

**2 కులాల్లోనే బాలకార్మికులు అధికం :** రాష్ట్రంలో బాలకార్మిక సమస్య ఆర్థికపరమైనది మాత్రమే కాదని.. అది కులాలతో అనుసంధానమై ఉందని సీపెక్ నివేదిక తేల్చింది. రాష్ట్ర జనాభాలో 18 సంవత్సరాల లోపు ఉన్నవారిలో 89,000 మంది బాలకార్మికులుగా రోజువారీ కూలీ పనిచేస్తున్నారు. వీరిలో మాదిగ కులంలో 14 శాతం ఉండగా, ఎస్టీ లంబాడా పిల్లలు 11 శాతం ఉన్నారు. అత్యధిక బాలకార్మికులు ఉన్న కులాలు విద్యలో వెనుకబడి ఉంటున్నాయి.

**వడ్డెరల్లో 55 శాతం రోజు కూలీలే.. :** ఉపాధి విషయంలోనూ కులాల మధ్య తీవ్రమైన అంతరాలున్నాయి. బీసీ-ఏ వర్గంలోని వడ్డెర కులం జనాభాలో 55 శాతం మంది దినసరి కూలీలుగానే జీవిస్తున్నారు. రాష్ట్రంలో 25 - 65 ఏళ్ల మధ్య ఉన్న జనాభాలో సగటున 31.3 శాతం మంది దినసరి కూలీలుగా జీవిస్తున్నారు. అయితే, దినసరి కూలీలు కొన్ని కులాల్లోనే ఎక్కువగా ఉన్నారని సర్వే తేల్చింది. ఓసీ బ్రాహ్మణ కులంలో దినసరి కూలీలు 2.6 శాతం మాత్రమే ఉన్నారు. ఎస్టీల్లోని కొలాములు, కోయ, గోండులతోపాటు, ఎస్సీల్లోని మాదిగ, బేడ వంటి కులాల్లో ఎక్కువ జనాభా దినసరి కూలీలుగా జీవిస్తున్నారు. ఉద్యోగాల్లోనూ కులాల మధ్య అసమానతలు భారీగా ఉన్నాయి. కొన్ని బీసీ, ఎస్సీ కులాలు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం పెంచుకున్నా.. అదే వర్గాల్లో ఉన్న మరికొన్ని కులాలు ఇంకా అత్యల్ప స్థాయిలోనే ఉన్నాయని సీపెక్ సర్వేలో తేలింది.

# ఇదేం అహంకారం!

తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన పక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### రాష్ట్ర ఏర్పాటును అవమానపరిచారు

డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి( అంటూ విమర్శలు గుప్పించారు.తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.

### మరోసారి బయటపడ్డ బీజేపీ తెలంగాణ వ్యతిరేకత

విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని , లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

**తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే: హరీశ్**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు పక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్-పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు.

## సురక్షిత ప్రయాణంతో ప్రమాదాలను అరికట్టాలి

పంపిణీ చేశారు. అనంతరం స్థానిక చంద్ర గార్డెన్ లో సుమారు 3000 మంది విద్యార్థులు, డ్రైవర్లు, ప్రజలతో జరిగిన సద స్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి బి శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. అతివేగం, నిర్లక్ష్యపు ఓవర్‌టేకింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రజలు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దేశ భవిష్యత్తుకు అవసరమైన యువకులు ఎందరో రోడ్డు ప్రమాదాల కారణంగా మరణిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఏటా జరిగే హత్యల కన్నా 9 , 10 రెట్ల అధికంగా రోడ్డు ప్రమాదాలలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడంతో ఈ కార్యక్రమం చేపట్టామని ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిస్థితి తీవ్రతను గమనించి 99 రోజుల ప్రభుత్వ కార్యక్రమమైన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారన్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల మెడికల్ అసోసియేషన్ సమకూర్చిన ప్రథమ చికిత్స కిట్లను ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఉచిత కంటి పరీక్షలు, కళ్లద్దాలు, డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ స్టాల్స్‌ను ప్రారంభించడంతో పాటు, 'అరైవ్ అలైవ్' లోగోతో కూడిన రేడియం స్టిక్కర్లు, పాంప్లెట్లను ఆవిష్కరించారు. ఈ వినూత్న కార్యక్రమాల ఫలితంగా మహబూబ్‌నగర్ జిల్లాలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ నాటికి రోడ్డు ప్రమాదాలు 20 శాతం మేర తగ్గాయని జిల్లా ఎస్పీ జానకి సభలో వివరించారు. ఈ సదస్సులో రోడ్డు ప్రమాదాల్లో ఆప్తులను కోల్పోయిన బాధితులు తమ ఆవేదనను పంచుకోగా, ఒక చిన్నారి ఇచ్చిన సందేశం సభికులను కదిలించింది. డిఐజి ఎల్.ఎస్. చౌహన్, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, డీటీసీ వాణి, ఆర్టీసీ ఆర్ఎం సంతోష్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు. డిజిపి బి శివధర్ రెడ్డి సూచనతో రాష్ట్రవ్యాప్తంగా నాల్గవ రోజు గురువారం పోలీస్ యంత్రాంగం కదం తొక్కింది. కరీంనగర్, వరంగల్ కమిషనరేట్ల పరిధిలో జరిగిన సదస్సుల్లో సిఐడి అదనపు డిజిపి చారు సిన్హా పాల్గొన్నారు. కరీంనగర్‌లో అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో సీపీ గౌష్ ఆలం ఆధ్వర్యంలో మెడికవర్ వైద్యులచే విద్యార్థులకు సీపీఆర్ డెమో ఇప్పించి, హెల్మెట్లు పంపిణీ చేశారు. నర్సంపేటలో డ్రైవర్లకు కళ్లద్దాలు ఇచ్చారు. ఆదిలాబాద్ రిమ్స్‌లో అదనపు డిజిపి డా. అనిల్ కుమార్, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో 250 మంది వైద్య విద్యార్థులతో సదస్సు జరిగింది. గుడిహత్నూర్ వద్ద ప్రమాదానికి గురైన కారును ప్రజల ప్రదర్శనకు ఉంచి, లారీలకు రేడియం స్టిక్కర్లు అతికించారు. వాక్సెన్ యూనివర్సిటీ (సంగారెడ్డి)లో జరిగిన సదస్సుకు శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై.. విద్యార్థులు రూపొందించిన "స్మార్ట్ హెల్మెట్"ను అభినందించారు. కామారెడ్డి జిల్లా గాంధారిలో అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్, సిద్దిపేటలో అదనపు డిజిపి స్వాతి లక్రా కంటి వైద్య శిబిరాలను పర్యవేక్షించారు.నల్గొండ జిల్లా గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ 'హెల్మెట్ లేదు ప్రవేశం లేదు' అని విశేషమైన తీర్మానం చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ 100 హెల్మెట్లు పంపిణీ చేశారు. నిజామాబాద్‌లో సిపి సాయి చైతన్య డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ.. 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ. 25,000 నగదు బహుమతి ఇస్తుందని ప్రకటించారు. నిర్మల్ జిల్లాలో ఎస్పీ డా. జానకి షర్మిల నాల్గవ రోజును "సోషల్ మీడియా డే"గా నిర్వహించి, ఆన్‌లైన్ వేదికగా డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై విస్తృత ప్రచారం కల్పించారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట్‌లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సర్పంచులతో సమావేశం నిర్వహించారు. జోగులాంబ గద్వాలలో ఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేక "ప్రచార రథాన్ని" ప్రారంభించారు. కుమరం భీమ్ ఆసిఫాబాద్‌లో కలెక్టరేట్, ఎస్పీ ఆఫీసుకు వచ్చే వారికి హెల్మెట్ నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా మునగాలలో కలెక్టర్, ఎస్పీలు పాఠశాల విద్యార్థులకు హెల్మెట్లు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. కోదాడలో ఏకంగా ట్రాఫిక్ పోలీసులే రోడ్డు మరమ్మతులు చేపట్టారు.రాత్రి వేళల్లో మరియు సుదూర ప్రాంతాలకు వాహనాలు నడిపే డ్రైవర్ల కంటిచూపు సమస్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తిస్తూ గురువారం పలు జిల్లాల్లో మెగా వైద్య శిబిరాలు నిర్వహించారు.

manaveluguepaper.in GSTIN: 36AZCPN8662J2ZU
మన వెలుగు
తెలుగు దినపత్రిక | ప్రతి అక్షరం జనం కోసం
www.manaveluguepaper.in



# 48వ డివిజన్‌లో పోషకాహార లోప నివారణకు అవగాహన సదస్సు








**ఖమ్మం, ఏప్రిల్ 16 మన వెలుగు ప్రతినిధి:-** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార లోపాన్ని నివారించే దిశగా జాతీయ పోషకాహార అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. సారధి నగర్ రామాలయం సెంటర్‌లో గురువారం జరిగిన ఈ కార్యక్రమాన్ని మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతున్న 8వ ఎడిషన్ జాతీయ పోషకాహార (పోషణ్ పక్వాడ) కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు పాల్గొని మాట్లాడారు. పోషణ్ పక్వాడ కార్యక్రమం దేశవ్యాప్తంగా పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ ఉద్యమమని తెలిపారు.ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో కూడిన ఉద్యమమని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ వ్యాపార సంస్థలు లాభాపేక్షతో అందిస్తున్న ఆహారాలకు అలవాటు పడటం వల్ల ప్రజలు తమ జీవనకాలాన్ని తగ్గించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సాంప్రదాయ ఆహార అలవాట్లను విస్మరిస్తూ, తక్కువ వయసులోనే శారీరక శక్తిని కోల్పోతున్న పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా జీవితకాలాన్ని పెంచుకోవడం మన చేతుల్లోనే ఉందని చెప్పారు.చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని, సంప్రదాయ ఆహార విధానాలను పాటించాలని, జంక్ ఫుడ్‌ను నివారించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు సుధా, భార్గవి, శ్రీలత, రమా, అరుణ, విజయశ్రీతో పాటు స్థానిక దీ=ా నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, లింగారెడ్డి, రామ్ సింగ్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**జవహర్ నగర్, మనవెలుగు ప్రతినిధి :** ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేసి రూ. 6 వేల ఆసరా పింఛను అందజేయాలని పి ఆర్ వి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గ ప్రసాద్ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జవహర్ నగర్, సూర్య నగర్ కాలనీలో రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ముఖ్య సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యిందని ఇబ్బంది పడ్డారు. ఈ సమావేశానికి టీఆర్విఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్న, రాష్ట్ర అధ్యక్షులు డా, షేక్ నయీమ్ లు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ప్రధానంగా దివ్యాంగులకు రూ. 6 వేల ఆసరా పింఛన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం ఈరోజు వరకు కూడా అమలు చేయకపోవడం దారుణం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో వారి అసమర్థత పాలనకు నిదర్శనం అని అన్నారు. ఎన్నికల ముందుకు దివ్యాంగులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో టి ఆర్ వి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుతారి రమేష్ ను నియమిస్తూ వారికి నియామక పత్రాన్ని అందజేశారు



# ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**



**ఖమ్మం, మనవెలుగు ప్రతినిధి :** ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 18న (శనివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్ ( ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకి డిగ్రీ అర్హత గల వారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి, అర్హత గల 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ఆర్ నవీన్ కుమార్ సెల్ నెంబర్ 9848182135 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరు బాధ్యత

**- టౌన్ ఏసిపి రమణమూర్తి**






**ఖమ్మం, మనవెలుగు ప్రతినిధి :** హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. రోడ్డు భద్రతపై నాలుగోవ రోజు అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కు వచ్చే ఆటో, ట్రాలీ డ్రైవర్లకు, రైతులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

# ఆటో డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు: ఇన్స్పెక్టర్ కరుణాకర్







**ఖమ్మం, మనవెలుగు ప్రతినిధి :** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ నాలుగోవ రోజు కార్యక్రమంలో భగంగా ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమం టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వాహనాల డ్రైవర్లకు,పోలీస్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# మీడియా అంశంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు హర్షణీయం...

**-ప్రతి జర్నలిస్టుకు లీగల్ శిక్షణ అవసరం**

**- ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు టి. ఎస్ . చక్రవర్తి**



**ఖమ్మం, మనవెలుగు ప్రతినిధి :** ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం హర్షణీయమని ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు టి సంతోష్ చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. . ప్రజాస్వామ్యంలో అభిప్రాయ స్వేచ్ఛను అణచివేయడానికి చేసే ప్రతి ప్రయత్నం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేస్తూ, ఇటువంటి చర్యలపై ప్రభుత్వాలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ రుషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్ .వి. ఎన్ భట్టి ల ధర్మాసనం విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమని స్పష్టం చేసింది. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత జర్నలిస్టును అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణను మంజూరు చేస్తూ, అభిప్రాయాలను అణిచి వేయడం సరైన విధానం కాదని తేల్చిచెప్పిందన్నారు.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం అభిప్రాయ స్వేచ్ఛ ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని సుప్రీంకోర్టు మరోసారి గుర్తు చేసిందన్నారు. స్వేచ్ఛా మాధ్యమాలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, విమర్శలు పాలనలో లోపాలను సరిదిద్దే శక్తిగా పనిచేస్తాయని పేర్కొందన్నారు. "విమర్శ ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం. జర్నలిస్టులపై కేసులతో ఒత్తిడి తెచ్చే చర్యలు అత్యంత ప్రమాదకరం" అని ఆయన అన్నారు. జర్నలిస్టులకు లీగల్ అవగాహన పెంపు అత్యవసరమని, ప్రతి నెల చట్టపరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే మీడియా రంగం మరింత బలోపేతం అవుతుందని చక్రవర్తి సూచించారు.

# జననేత జావీద్ భాయ్‌కు కన్నీటి వీడ్కోలు




**ఖమ్మం, ఏప్రిల్ 16:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావీద్ మృతితో నగరంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన నివాసంలో ఉంచిన పార్థీవ దేహాన్ని గురువారం ఉదయం 8 గంటలకు సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు షేక్ జానీ పాషా, టి. సంతోష్ చక్రవర్తి తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జావీద్‌తో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన జర్నలిస్టులందరినీ ఆప్యాయంగా పలకరించే స్వభావం ప్రత్యేకమని, అలాంటి మనసున్న నాయకుడు ఇక లేరనే విషయం తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.'ప్రతి ఒక్కరిని 'భాయ్' అంటూ స్నేహపూర్వకంగా పలకరించే జావీద్ భాయ్ ఇక లేరు అనేది అంగీకరించలేక పోతున్నాం' అని వారు విచారం వ్యక్తం చేశారు. ఆయనతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు. పార్టీ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నాయకుడిగా ఆయనను స్మరించుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# నిత్య కృషీవలుడికి పట్టాభిషేకం





**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యునిగా ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబును నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.. రెండున్నర దశాబ్దాలుగా డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలను నడుపుతూ వేలాది మంది విద్యార్థులను ఘనాపాటీలుగా తీర్చిదిద్దారు. డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు 1996 నుండి ఖమ్మం కొత్తగూడెం జిల్లాలు కేంద్రంగా ప్రియదర్శిని విద్యా సంస్థలను నడుపుతూ విద్యారంగానికి చేస్తున్న సేవలను గుర్తించి ఇంజనీరింగ్ విద్యా రంగ అభివృద్ధిలో భాగస్వామిని చేస్తూ జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యుడిగా నియమించటం అవిభక్త ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యారంగానికి లభించిన గౌరవం. "కృషితో నాస్తి దుర్భిక్షం" తాను నమ్మిన విలువలు, నిరంతర తపన,పట్టుదలకు శ్రమను జోడించి విద్యాసంస్థలను అభివృద్ధి చేసి తరాలను నిర్మించిన డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు జె.యన్.టి.యు పాలకమండలి సభ్యునిగా నియమితులవటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తమ హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ప్రియదర్శిని విద్యాసంస్థల సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్స్, డైరెక్టర్స్ అట్లూరి వెంకటరమణ,శ్రీరామినేని. చలపతిరావు ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.గోపాల్,శ్రీ వి.రామారావు, డాక్టర్ నయీం పాషా, హెచ్,ఓడిలు డాక్టర్ యం.వెంకటేశ్వరరావు, ఐ.నరసింహారావు, డి.రమేష్, విజయలక్ష్మి,అనిత, జయమ్మ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమ హర్షం వ్యక్తం చేశారు...

# తేజస్వి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** పార్లమెంట్ వేదికగా బీజేపీ సభ్యుడు తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. 15వ లోక్‌సభలో తన పార్లమెంటరీ పార్టీ నేతగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధనకు తొలి ఓటు వేశానని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ ఏర్పాటుతో పోల్చడం నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను తీవ్రంగా అవమానించడమేనని ఆయన అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలు, ప్రజల దీక్షలు, దీర్ఘకాల ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ ఏర్పడిందని స్పష్టం చేశారు. కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన పోరాటంతో ఈ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం పూర్తిగా చట్టబద్ధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, దానిని తక్కువ చేసి చూపించేలా వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాష్ట్రానికి గౌరవం ఇవ్వాలని, ఇలాంటి వ్యాఖ్యలు దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండి స్పందించకపోవడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడే విషయంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# జననేత మహమ్మద్ జావీద్ మృతి పట్ల డా. పీటర్ నాయక్ లకావత్ సంతాపం.



**ఖమ్మం, మన వెలుగు ప్రతినిధి :** ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ జావీద్ మరణం పట్ల ఇంటర్నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ డా. పీటర్ నాయక్ లకావత్ సంతాపం ప్రకటించారు. ఆయన మృతి ప్రజా జీవనానికి, రాజకీయ రంగానికి ఒక అపూర్వ లోటుగా భావించ బడుతోందన్నారు. సమాజానికి సేవ చేయడంలో ఆయన చూపిన అంకితభావం, ప్రజలతో కలిసిపోయే స్వభావం, రాజకీయ రంగంలో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. జావీద్ వంటి నిస్వార్థ నాయకుడిని కోల్పోవడం సమాజానికి తీరని లోటని ఆయన అభివర్ణించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారికి ధైర్యం, ఆత్మస్థైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# త్రివేణిలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**- పాల్గొన్న డిపో మేనేజర్**

**ఖమ్మం, మనవెలుగు ప్రతినిధి :** స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యతే కాదు ప్రతి సామాన్యుడు యొక్క బాధ్యత అని అలాగే రోడ్డుమీద ప్రయాణించే ప్రతి ఒక్కరు కూడా రవాణా శాఖ వారు సూచించే ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణం చేసినట్లయితే సుఖవంతమైన సురక్షితమైన ప్రయాణం చేయగలుగుతారు అని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపో మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ ...ఈ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ప్రతిఒక్కరికీ రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం గురించిఅవగాహన కల్పించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహిస్తూ, ర్యాలీలు, పోస్టర్ల ప్రదర్శన, ఇలా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండేలా చేస్తామని, అలాగే ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం సుఖమయం అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి మరియు సామాన్య పౌరునికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం జనవరి




11 నుండి 17 వరకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు అని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా రోడ్డు మీద వేగనియంత్రణ సీట్ బెల్ట్ ధరించడం హెల్మెట్ ధరించడం డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం చేస్తూ ప్రయాణం చేసినట్లయితే రోడ్డు ప్రమాదాల బారి నుండి మనల్ని మనం కాపాడుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఓల్డ్ బస్టాండ్ మేనేజర్ సతీష్, న్యూ బస్ స్టేషన్ మేనేజర్ రాంబాబు డిపో కంట్రోలర్ రవీంద్రనాథ్, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్





ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణి లో హెచ్ పి వి వ్యాక్సిన్ అవగాహన సదస్సు










**- పాల్గొన్న డీఎంహెచ్ఓ**

**ఖమ్మం, మనవెలుగు ప్రతినిధి :**
త్రివేణి పాఠశాల లో హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ 15 సంవత్సరాల బాలికలందరూ కూడా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకొని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ 14 15 సంవత్సరాల వయసులో బాలికలకు రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది ఆ సమయం లో ఈ వ్యాక్సిన్ తీసుకున్నట్లయితే భవిష్యత్తులో ఈ సర్వైకల్ క్యాన్సర్ నివారించవచ్చని, ఈ వ్యాక్సిన్ మూడు డోసులు గా తీసుకోవాలని వైద్యుల పర్యవేక్షణలో పూర్తి కోర్సు తీసుకోవాలని సూచించారు.

ఇప్పటికే మన ఖమ్మం జిల్లాలో ఎక్కువ మంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకొని మన జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితంగా అందజేస్తారని, ప్రతి ఒక్క బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ బాలికల యొక్క సంరక్షణకై ఈ వ్యాక్సిన్ ని పూర్తి ఉచితంగా అందజేస్తున్నదని,తమ పాఠశాలలో ఇప్పటికే సుమారు 50 మంది బాలికలు ఈ వ్యాక్సిన్ వేయించుకున్నారని ఈ సందర్భంగా డిఎంహెచ్వో రామారావు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ వారిని అభినందించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం డీఎంహెచ్ ఓ రామారావు ను శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు



విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో జన్మదినం జరుపుకున్న తేజావత్ వినోద్ నాయక్

**- వృద్ధులతో గడిపి సేవా భావం చాటుకున్న యువకుడు...**

**భద్రాద్రి కొత్తగూడెం ,మనవెలుగు ప్రతినిధి :** సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యువకుడు తేజావత్ వినోద్ నాయక్ తన జన్మదినాన్ని వినూత్నంగా జరుపుకున్నారు. సాధారణ వేడుకలకు భిన్నంగా, శ్రీ జ్యోతి అనాథ వృద్ధులు , వికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. వృద్ధులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆరోగ్యం, రోజువారీ అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కొంతసేపు వారితో గడిపి ఆప్యాయత పంచుకోవడం ద్వారా, వారికి మానసికంగా ధైర్యం ఇచ్చే ప్రయత్నం చేశారు. వినోద్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తన జన్మదినాన్ని ఒక మంచి కార్యంతో జరుపుకోవడం తన అలవాటుగా మారిందని తెలిపారు. సమాజంలో ఉన్న వృద్ధులు, అనాథలు, వికలాంగుల పట్ల బాధ్యతతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, ముఖ్యంగా యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు వృద్ధులకు ఆనందాన్ని అందించడమే కాకుండా సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వినోద్ నాయక్ చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. సామాజిక బాధ్యతతో వ్యక్తిగత వేడుకలను సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చడం ద్వారా వినోద్ నాయక్ యువతకు ఒక మంచి సందేశాన్ని అందించినట్టైంది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే యూనియన్




జిల్లా ప్రెసిడెంట్ కల్లోజీ శ్రీనివాస్, వార్త స్టాఫ్ రిపోర్టర్ శంకర్, జర్నలిస్టులు రాగల్ల ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్, రిపోర్టర్ సీనియర్ జర్నలిస్టు డా.రామారావు, మాలోత్ అశోక్, రాము నాయక్, ప్రతాప్, శివరాం రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బ్లాస్టింగ్‌కు ఎన్ఓసీ ఇవ్వము

**- ధన్బాద్ పంచాయతీ కఠిన నిర్ణయం**

**కొత్తగూడెం , మనవెలుగు ప్రతినిధి :** సింగరేణి ఉపరితల ఘనుల ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బ్లాస్టింగ్‌కు అవసరమైన అభ్యంతరం లేని ధృవపత్రం (ఎన్ఓసి) ఇవ్వబోమని చుంచుపల్లి మండలం ధన్బాద్ పంచాయతీ సర్పంచ్ గుగులోతు జ్యోతి స్పష్టం చేశారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. సింగరేణి గనుల కార్యకలాపాల వల్ల గ్రామంలో దుమ్ము తీవ్రంగా వ్యాపిస్తూ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక వసతులు కూడా యాజమాన్యం కల్పించడం లేదని విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో కొత్త సిహెచ్పి సైడింగ్, రహదారి, ఎంబాంక్మెంట్ పనులు వికెసిఎం ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా కొనసాగుతున్నాయి. భూమి తవ్వకాల సమయంలో గట్టి రాళ్లు ఎదురవడంతో బ్లాస్టింగ్ అవసరం ఏర్పడింది. దీనికి అనుమతుల కోసం సింగరేణి అధికారులు జిల్లా పరిపాలనను సంప్రదించగా, అధికారులు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సభలో గ్రామస్తులు పలు సమస్యలను ప్రస్తావించారు. తాగునీటి కోసం కనీసం రెండు కుళాయిలు కూడా ఏర్పాటు చేయలేదని, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఇతర పంచాయతీలకు ఇచ్చి తమను విస్మరించారని ఆరోపించారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని, ప్రభావితం కాని ప్రాంతాల వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. బ్లాస్టింగ్ కారణంగా గాలి కాలుష్యం పెరిగి దుమ్ము తీవ్రంగా వ్యాపిస్తోందని, పేలుళ్ల వల్ల ఇళ్లలో చీలికలు వస్తున్నాయని, కంపనాల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో రాళ్లు 500



మీటర్ల నుంచి 1 కిలోమీటర్ దూరం వరకు ఎగిరి పడుతున్నాయని, ఇది ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదమని హెచ్చరించారు. భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, డిజిఎంఎస్ నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని, బఫర్ జోన్ నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు. పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, గాలి కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గతంలో పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పని చేయించుకున్నారు కాగితాలను పక్కకు పెట్టారు, ఇదేనా మాట మీద నిలబడే మీ తత్వం, ఇదేనా ప్రభావిత ప్రాంత ప్రజల పైన మీకు ఉన్న శ్రద్ధ, సిఎస్ఆర్ కింద స్థానిక యువతకు ఉద్యోగాలు, విద్యా, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాలని కోరారు. అంతేకాకుండా వీ కే కోల్ మైన్ విస్తరణలో భాగంగా మాయాబజార్ ప్రాంతంలో నిర్వాసితులైన 15 మందికి ఇంటి స్థలాలు కేటాయించాలని, ఇంటి స్థలాలు కేటాయించిన స్థలాలలో మంచినీటి వసతులు కల్పించాలని, మా ప్రాంతంలోనే



పనులు జరుగుతున్నాయి తమ పిల్లలు ఆట స్థలానికి నాలుగు లారీల మట్టి అడిగితే ఇవ్వలేదని. ఇదే రైల్వే స్లైడింగ్ తీసుకున్న మట్టి పాల్వంచ వరకు ఎట్లా వెళ్లింది అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అభ్యంతరం లేని ధృవపత్రం (ఎన్ఓసి) ఇవ్వబోమని సర్పంచ్, పాలక మండలి సభ్యులు, గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. నరసింహారావు మాట్లాడుతూ.. గ్రామస్తులు లేవనెత్తిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ సభలో ఉప సర్పంచ్ ప్రేమ్ సెక్రెటరీ ఉపేందర్, రుద్రంపూర్ కార్యదర్శి నరేందర్, వార్డు మెంబర్లు లత, కర్రి అపర్ణ, ఒరుసు నర్సి, ఏరియా సివిల్ ఏజీఎం రామకృష్ణ, స్టేట్ అధికారి తౌర్య, సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్, ఈఈ సుమంత్, శ్రీనివాస్, జమేదార్ కామరాజు, మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్, భూక్యా శ్రీదేవి, పెచ్చెట్టి శివ,పూల రవీందర్, కీర్తి రవీందర్, ఇస్లవత్ రంజిత్, కర్రి శేఖర్, జక్కెనవేణి నరేష్, అనిల్, పిల్లి సుజాత నాగరాజు, డేవిడ్, కార్తీక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చౌటుప్పల మండలం పిల్ పల్ పాడ్ గ్రామ స్థానిక సమస్యలను కొయ్యలగూడెం నేషనల్ హైవే65 నుంచి ఎనగంటి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణము తక్షణమే పని ప్రారంభించాలి

**- గంగాదేవి సైదులు సిపిఎం మండల కార్యదర్శి గ్రామ స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్**

**చౌటుప్పల్ , మనవెలుగు ప్రతినిధి :** సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు సిపిఎం “పోరుబాట” లో భాగంగా పిల్ పల్ పాడు గ్రామంలో గుర్తించిన సమస్య లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు సీట్ లైట్లు గ్రామంలో సర్వే చేసి గుర్తించిన సమస్యలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వము గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వికలాంగుల 3000 నుంచి 6000 వితంతువులకు ఒంటరి మహిళలకు 2000 నుంచి 4000 పింఛన్ ఉపాధి హామీ కూలీలకు 12,500 మహిళలకు 2500 లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న హామీలు అమలు చేయాలని గ్రామంలో స్థానిక సమస్యలు కొయ్యలగూడెం నేషనల్ హైవే 65 నుంచి డినాగారం పిల్ పల్ పాడు ఎనగంటి తండా వరకు బీటీ రోడ్డు గుంతల మయంగా మారింది ఆ రోడ్డుని తక్షణమే






పూర్తి చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు అదేవిధంగా ఆర్టీసీ బస్సులు రాక స్కూల్ పిల్లలు కాలేజ్ స్టూడెంట్ రోజువారి కూలీలు కార్మికులు ప్రజలు బస్సులు నడవక అనేక ఇబ్బంది పడుతున్నారు ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ రూట్లో బస్సు నడపాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు గ్రామంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలని గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ సిపిఎం నాయకులు రంగారెడ్డి శాఖ కార్యదర్శి చిదుగుల యాదమ్మ శంకరయ్య సంఘం సత్తమ్మ ఎరుకల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం, విద్య, ఆరోగ్యానికి నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు

**- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ**

**కొత్తగూడెం ,**
**మనవెలుగు ప్రతినిధి :** పోషకాహారం, విద్య, ఆరోగ్యం పట్ల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల శ్రమ వెలకట్టలేనిదని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ కొనియాడారు. గురువారం 16వ డివిజన్ నెహ్రూ



బస్తీ సెంటర్‌లో జరిగిన పోషణ్ పక్వాడ్ లో కార్యక్రమంలో మాట్లాడుతూ.. పోషకాహారం తల్లి, పిల్లలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని మనం నెలకొల్పవచ్చు అన్నారు. అలాగే కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారం చేసే ఈ రోజుల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు తీసుకెళ్లి వారికి పోషకాహారం, విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వారిని ఆరోగ్యకరమైన పిల్లలుగా తయారు చేస్తున్న వారి కృషి అమోఘమని ఆమె అన్నారు. అనంతరం సెంటర్‌లో చిన్నారులకు అన్న ప్రసన, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలతో కూడిన పోషకాహార ప్రదర్శన నిర్వహించి పిల్లలను ఆకట్టుకున్నారు. తన కుమారుడికి అక్షరాభ్యాసం నిర్వహించుకున్న తీట్ల దివాకర్ అంగన్‌వాడీ సెంటర్లలోని చిన్నారులకు పలక, బలపాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పార్వతి, అంగన్‌వాడీ టీచర్స్ సరోజ, డి.నీలవేణి, షహనాజ్, దేవి, రజిత, ఆయాలు వెంకటలక్ష్మి, కౌసల్య, కొమరమ్మ, తల్లిదండ్రులు తీట్ల దివాకర్, కంచర్ల శ్రావణి, సంతోషి, ఎస్ కే ఫైజా, జాన్ నవీన్, జి.రుత్విక్, రవి, విస్సీ, ప్రసన్న, జి.నాగలక్ష్మి, లీల, రమ్య పాల్గొన్నారు.

# కొత్తగూడెంకు చెందిన ముస్తఫాకు అంబేద్కర్ జాతీయ అవార్డు

**కొత్తగూడెం,**
**మనవెలుగు ప్రతినిధి :** అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అభ్యుదయ రత్న--2026 అవార్డును రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షుడు




మహమ్మద్ ముస్తఫా అందుకున్నారు. బుధవారం రాత్రి హైదరాబాద్ చిక్కడపల్లిలో గల త్యాగరాయ గానసభలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖుల సమక్షంలో ముస్తఫాకు అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ ఫౌండర్, నేషనల్ చైర్మన్ డా. కె. చక్రవర్తి, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, న్యూమరాలజిస్ట్ దివంగ శర్మ, రిటైర్డ్ జడ్జి బూర్గుల మధుసూదన్, రిటైర్డ్ ఐఏఎస్ బి.లక్ష్మీకాంతం, రిటైర్డ్ ఎస్పీ ఎస్.ఎం. రత్న, అష్టావధాని సురభి శంకర శర్మ, రిటైర్డ్ డీఎస్పీ డాక్టర్ జి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు, కరపత్రాలు, కవితల ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యం కల్పిస్తున్నందుకు గాను ముస్తఫా ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ముస్తఫాను ప్రకృతి, పర్యావరణ ప్రేమికులు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, సుగుణారావు, తూముల శ్రీనివాస్, సావేటి స్వామి, నజీర్, తులసి రామ్, యశ్వంత్, కొయ్యడ వెంకటేశ్వర్లు, రాజారాం, దశరథ్ రజ్వ తదితరులు అభినందించారు.

# నాటుసారా పట్టివేత - కేసులు నమోదు

**భద్రాద్రి కొత్తగూడెం,**
**మనవెలుగు ప్రతినిధి :** నాటుసారా విక్రయిస్తున్న నలుగురిపై కేసులు నమోదు చేసి 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం గురువారం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్




సూపరింటెండెంట్ కరంచంద్ పర్యవేక్షణలో సీఐ రహీమున్నీసాబేగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాటుసారా విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నాటుసారా, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐలు అల్లూరి సీతారామరాజు, గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.